ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, నవంబర్ 30 : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండలంలోని గడ్డమీది తండాలోని రాధాకృష్ణ ఆలయంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్గూరి వల్లపురెడ్డి, మునగాల అంజిరెడ్డి, రమావత్ రవి, మధు, సుధాకర్‌గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, కర్నాటి రవి, కిషన్ పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు : డీఎస్పీ

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ గిరిబాబు

కొండమల్లేపల్లి, నవంబర్ 30 : పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలని డీఎస్పీ జి. గిరిబాబు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించి రిసెప్షన్ మెనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్‌హెచ్‌ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలోని స్థితిగతులపై ఆరా తీశారు. ఆయన వెంట సీఐ ధనుంజయగౌడ్, ఎస్ఐ రామ్మూర్తి పాల్గొన్నారు.

దేశ పౌరులందరికీ ఒకే చట్టం :తాసీల్దార్

నార్కట్‌పల్లి : అవగాహన కల్పిస్తున్న తాసీల్దార్ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 30 : దేశ పౌరులందరూ చట్టం ముందు సమానమేనని తాసీల్దార్ ఎం. హరిబాబు అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలం పరిధిలోని ఉట్లపల్లి గ్రామంలో శనివారం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పౌర హక్కుల గురించి అవగాహన న కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, మాజీసర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కళావతి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా డీటీ కారింగుల శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్యామ్ సుందర్, సూపరింటెండెంట్ సయ్యద్ అమీర్‌అలీ, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సక్రు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో తాసీల్దార్ గాజుల ప్రమీల ప్రజలకు పౌర హక్కుల గురించి అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి, ఆర్ఐ సంతోష, విజయలక్ష్మి, పాపులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కులపై తాసీల్దార్ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ ఉమేశ్, ఆర్ఐ తరుణ్ పాల్గొన్నారు.

కేతేపల్లి : మండల పరిధిలోని చీకటిగూడెం గ్రామంలో ఎంపీడీఓ బి.శ్రీనివాస్‌రావు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. డీటీ సత్తార్, ఆర్ఐ చాంద్‌పాషా, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాక్సింగ్ ఛాంపియన్‌కు డీఎస్పీ అభినందన

చరణ్, రవీందర్‌గౌడ్‌ను అభినందిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, నవంబర్ 30 : నవంబర్ 22వ తేదీ నుంచి 24వ రకు హైదరాబాద్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో స్టేట్ అండర్-19 రైల్వే మిక్స్డ్ హై స్కూల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో పట్టణానికి చెందిన పసుపులేటి చరణ్ ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా శ్రీచరణ్, కోచ్ రవీందర్‌గౌడ్‌ను శనివారం డీఎస్పీ రాజశేఖర్‌రాజు సన్మానించారు.

'పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు సర్వేలు చేయం'

కట్టంగూర్ : వైద్యాధికారి శ్వేతకు వినతిపత్రం అందిస్తున్న ఆశ వర్కర్లు

వేములపల్లి, నవంబర్ 30 : పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో బిల్లులు చెల్లించే వరకు సర్వేలు చేయమని మండల ఆశ కార్యకర్తలు శనివారం స్థానిక పీహెచ్‌సీలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ అరకొర పారితోషకంతో పనిచేస్తున్న ఆశలకు గతేడాది చేసిన పల్స్ పోలియో, లెప్రసీ సర్వే బిల్లులు ఇంతవరకు చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. పుట్టల రాధిక, చెవుల దేవకమ్మ, సుజాత, లక్ష్మి, జయమ్మ, రజిత, రేణుక, దేవమణి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలో సర్వే పెండింగ్ బిల్లులు చెల్లించాలని వైదాధికారికి శ్వేతకు ఆశవర్కర్లు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షురాలు ధనలక్ష్మి, సీఐటీయూ నాయకులు సైదులు, భూపతి రేణుక, చెరుకు జానకి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, నవంబర్ 30 : పట్టణంలోని 33/11కేవీ ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ హనుమాన్‌పేట ఫీడర్ కింద రోడ్డు వైండింగ్ పనులు నడుస్తున్నందున నేడు పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ నుంచి కాకతీయ స్కూల్ బజార్, వర్షిత ఆస్పత్రి, సినాప్స్ కాలేజీ వరకు, మధు ఆస్పత్రి నుంచి జనతా బుక్‌స్టాల్ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలకు కుర్చీల బహూకరణ

చిట్యాల, నవంబర్ 30 : మండలంలోని వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన నర్రా జనార్దన్‌రెడ్డి శనివారం 20 కుర్చీలను బహూకరించాడు. ఈ సందర్భంగా జనార్దన్‌రెడ్డిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

- విద్యార్థి సంఘాల ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం
- ప్రభుత్వ వైఖరికి నిరసనగా పలుచోట్ల ర్యాలీ

కొండమల్లేపల్లి : జడ్పీహెచ్ఎస్ ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తిరుమలగిరి (సాగర్) : మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ, నవంబర్ 30 : ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని అన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ చేసి శనివారం పట్టణంలో ర్యాలి నిర్వహించారు. నాయకులు జగన్, న్యూమన్, అనిల్, అఖిల్, బన్ని, బిస్మిల్లా, సూర్య, సైదులు, కార్తిక్ పాల్గొన్నారు.

విద్యార్థులను పట్టించుకోని సర్కార్ : ఎస్ఎఫ్ఐ

- కొండమల్లేపల్లి : ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల్లో నాణ్యత లేని భోజనం చేసి ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బంద్ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2వేలకు పైగా ప్రభుత్వం పాఠశాలలున్నాయని, వాటిలో దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో 80 శాతం మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన లబ్ధి పొందుతున్నారని, వారికి సరైన భోజన అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఠాగూర్, మురళీ, కార్తీక్, సాయి కుమార్, లక్ష్మణ్, చరణ్, అంజి, వెంకట్, మున్నా పాల్గొన్నారు.

గీజర్లు ఏర్పాటు చేయాలి : లింగం గౌడ్

- మిర్యాలగూడటౌన్ : చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని సంక్షేమ హాస్టల్‌లలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే రగ్గులు, స్వెటర్లు, గీజర్లు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహంలో శనివారం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ వసతి గృహ సంక్షేమ అధికారి కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి : ఏఐఎస్ఎఫ్

- చండూరు: విద్యాశాఖ మంత్రిని నియమించి, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం చండూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేసి మాట్లాడారు. ఇరిగి ప్రవీణ్, కురుపాటి పరమేశ్, చరణ్, రాజు, సైదులు, నవీన్, సాయి పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను వామపక్ష విద్యార్థి సంఘాలు బంద్ చేసి ర్యాలీ నిర్వహించారు.
- పెద్దవూర : ఫుడ్ పాయిజన్‌తో మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు అన్నారు. మండలంలోని విద్యా సంస్థలను సంఘం ఆధ్వర్యంలో బంద్ చేయించి మాట్లాడారు.
- తిరుమలగిరి(సాగర్) : మండలంలోని విద్యా సంస్థలను ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీశ్ బంద్ చేయించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రంగా, శివ, మహేశ్, బ్రహ్మం, వినయ్ పాల్గొన్నారు.
- నకిరేకల్ : పట్టణంలో పీడీఎస్‌యూ-ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా బాధ్యుడు అంబటి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్, నాయకులు పిట్టల అనిల్, సతీశ్, రమేశ్, కత్తుల గోపిచంద్, రాజు, దొడ్ల సాయి పాల్గొన్నారు.
- నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కేవీపీఎస్ జిల్లా నాయకులు దండు రవి ఆధ్వర్యంలో బంద్ చేశారు. దండు నాగరాజు, రేగట్టె రాజశేఖర్ రెడ్డి, అభిరాం పాల్గొన్నారు.
- చిట్యాల : మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థలను ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ చేశారు. నాయకులు సురేశ్, గోలి సాయి కిరణ్, అరూరి ప్రణీత్, అంతటి ఆదిప్రకాశ్, అరూరి పవన్, దండు పవన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బస్వ రాజు

మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్‌వై మండల ఉపాధ్యక్షుడు బస్వ రాజు

శాలిగౌరారం, నవంబర్ 30 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్‌వై మండల ఉపాధ్యక్షుడు బస్వ రాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి మండల రాజకీయాల గురించి కేసీఆర్‌కు వివరించినట్లు తెలిపారు.

రైతులను దగా చేసి పండుగలు చేయడం సిగ్గు చేటు : మల్లేశ్‌గౌడ్

మాట్లాడుతున్న మల్లేశ్‌గౌడ్

వేములపల్లి, నవంబర్ 30 : రైతులను అన్ని విధాలుగా దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతు పండుగ పేరిట విజయోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతు భరోసా రూ.15వేలు, రుణమాఫీ రూ.2లక్షలు వంటి హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి కూడా ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎఫ్‌పీఓల ద్వారా నాణ్యమైన ఎరువులు : డీఆర్‌డీఓ పీడీ

వివరాలను తెలుసుకుంటున్న శేఖర్‌రెడ్డి

దామరచర్ల, నవంబర్ 30 : జిల్లాలో ఏర్పాటు చేసిన ఎఫ్‌పీఓల(మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం) ఫర్టిలైజర్ల దుకాణాల ద్వారా రైతులకు మేలైన, నాణ్యమైన ఎరువులను అందిస్తామని డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎఫ్‌పీఓ దుకాణాన్ని శనివారం ఆయన తనిఖీ చేసి స్టాక్, రికార్డులను పరిశీలించారు. అనంతరం మార్కెట్ సబ్‌యార్డులో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించారు. ఏపీఎం దిలీప్‌కుమార్, సీసీలు శంకర్, పల్లా శ్రీను ఉన్నారు.

విలువలతో కూడిన విద్య సమాజానికి మేలు

- నాట్కో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ

ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే జయవీర్‌కు జ్ఞాపిక అందిస్తున్న లక్ష్మీ నారాయణ

నందికొండ, నవంబర్ 30 : విలువలతో కూడిన విద్యను అందిస్తే సమాజానికి మేలు జరుగుతుందని నాట్కో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ అన్నారు. నాట్కో ట్రస్ట్ ద్వారా నాగార్జునసాగర్‌లోని హిల్ కాలనీలో బీసీ గురుకుల పాఠశాలలో రూ.80 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన టాయిలెట్స్, ప్రహరీని ఆయన ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఎంపీలు, ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోసం ఓవర్‌హెడ్ మంచినీటి ట్యాంకు, వాక్ వే బ్రిడ్జిని సొంత నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. నాట్కో ఫార్మా సీనియర్ జీఎం వీరనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, తిరుమలకొండ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ రాజశేఖర్, మాధవీలత, ఎంపీపీ భగవాన్‌నాయక్, కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ, మంగ్యనాయక్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు ఓయూ డాక్టరేట్

సత్యనారాయణ

మునుగోడు, నవంబర్ 30 : మండల పరిధిలోని పులిపలుపుల గ్రామానికి చెందిన కంభం పాటి సత్యనారాయణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇటీవల గణితశాస్త్రం విభాగంలో డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డి పర్యవేక్షణలో 'న్యూమరికల్ స్టడీ ఆఫ్ టూ పారామీటర్స్ సింగ్లర్ పెర్టర్బేషన్ బౌండరీ వాల్యూ ప్రాబ్లమ్స్ విత్ లేయర్ బిహేవియర్' అనే అంశం మీద జరిపిన పరిశోధనకును డాక్టరేట్ అబించినట్లు సత్యనారాయణ శనివారం తెలిపారు.

ఫొటోగాఫర్ల సంఘం అభివృద్ధికి కృషి : హుస్సేన్

కట్టంగూర్, నవంబర్ 30 : ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే.హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సంఘం మండల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.

గురుకుల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

దామరచర్ల, నవంబర్ 30 : మండలంలోని గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ కవితను కలెక్టర్ ఇలా త్రిపాఠి సస్పెండ్ చేశారు. ఈ నెల 28వ తేదీన మండలంలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ పనులను పరిశీలించిన అనంతరం ఆమె మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దీంతో పాటు బాలికలకు భోజనం వండే పాత్రలు జిడ్డుగా ఉండటంతో ఆమె తీవ్రంగా స్పందించి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్‌తో పాటు వార్డెన్ సజీరాబేగానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా నాగ వసంతను నియమించారు.

'హలో బీసీ చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి : కవిత

మిర్యాలగూడ, నవంబర్ 30 : డిసెంబర్ 5, 6 తేదీల్లో నిర్వహించే హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత అన్నారు. పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆమె మాట్లాడారు.

లెప్రసీ సర్వేపై అవగాహన

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 30 : లెప్రసీ వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఈ నెల 2 నుంచి 14 వరకు గడపగడపకు చేపట్టే సర్వేపై ఆశ కార్యకర్తలకు మండల పరిధిలోని ఆలగడప పీహెచ్‌సీలో శనివారం మండల వైద్యాధికారి షేక్ మోహిద్ అవగాహన కల్పించారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రోజు 25 ఇండ్లు సర్వే చేయాలని సూచించారు.

వివాహిత ఆత్మహత్య

మునుగోడు, నవంబర్ 30 : మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన ఓ వివాహిత ఉరేసుకుని శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. కాలనీకి చెందిన గుర్రం సంపత్‌కు శాలిగౌరారం మండలం ఇటుకలపహాడ్‌కు చెందిన సంగీత (25)తో నాలుగేండ్ల క్రితం వివాహమైంది. సంగీత శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కారణాలు తెలియరాలేదు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ పేర్కొన్నారు.

నోముల వర్ధంతిని విజయవంతం చేయాలి : రవి యాదవ్

నిడమనూరు, నవంబర్ 30 : మండలంలోని వేంపాడు స్టేజీ వద్ద గల నోముల నర్సింహయ్య విగ్రహం వద్ద 4వ వర్ధంతి సందర్భంగా నేటి ఉదయం 10 గంటలకు నివాళులర్పించనున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకుడు బొల్లం రవియాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ నోముల భగత్ వస్తున్న సందర్భంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, నవంబర్ 30 : నియోజకవర్గంలోని చిన్న నీటి వనరులను పటిష్ట పర్చడానికి సమగ్ర కార్యాచరణ రూపొందించి పనులను మొదలు పెట్టాలని అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, శ్రీధర్, ఈఈలు మనోహర్, ఎల్లమందయ్య, రాములు, డీఈలు, జేఈలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే వీరేశం

లబ్ధిదారులకు చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, నవంబర్ 30 : సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను శనివారం ఆయన అందించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 8 మందికి మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందించారు. బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, భరత్‌రెడ్డి, జానయ్య, ఉన్నారు.

సాగునీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే బీఎల్ఆర్

లిఫ్ట్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

అడవిదేవులపల్లి, నవంబర్ 30 : పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగు, తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. మండలంలో నిర్మాణ దశలో ఉన్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను శనివారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

గురకుల డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే

రామగిరి, నవంబర్ 30 : పట్టణ పరిధిలోని చర్లపల్లిలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురకుల మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్రవాణి కర్వ, ఎన్ఎస్ఎస్ పీఓలు ఎన్.అపర్ణ, షేక్ సుల్తాన హెచ్ఐవీ - ఎయిడ్స్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్.హిమాజ పాల్గొన్నారు. అదే విధంగా ఎన్జీ కళాశాలలో నిర్వహించిన ఎయిడ్స్ దినోత్సవంలో ప్రిన్సిపాల్ ఉపేందర్ హాజరై మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ పీఓలు వెంకట్‌రెడ్డి, కోటయ్య, శివరాణి, మల్లేశం, బోధన పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై ప్రదర్శన

రామగిరి, నవంబర్ 30 : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయ చౌరస్తాలో పట్టణ ట్రాఫిక్ పోలీసులు శనివారం పాఠశాలల విద్యార్థులతో ప్లకార్డులను ప్రదర్శిస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ, ఎస్ఐలు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ భూ పట్టాలు : ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నందికొండ, నవంబర్ 30 : తిరుమలగిరి సాగర్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపడుతున్న భూ సర్వే అనంతరం అర్హులందరికీ భూ పట్టాలు అందిస్తామని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 4 నెలలగా చేస్తున్న భూ సర్వేపై ఎంపీ రఘువీర్‌రెడ్డి, కలెక్టర్ త్రిపాఠి, ఏసీ శ్రీనివాస్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులతో హిల్‌కాలనీలో గల విజయవిహార్ సమావేశ మందిరంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మార్వోలు సరోజిని, కృష్ణ, దశరథ, అనిల్ పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : మండలంలోని ఘాసీరాంతండాలో శనివారం నిర్వహించిన హనుమాన్ గాయత్రి యజ్ఞంలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
BUSINESS OFFER
★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలస